22 వరకు ఓటర్ల జాబితా సవరణ : అందోలు ఆర్డీవో పాండు

జోగిపేట, జనవరి 12, ప్రభాతవార్త:
ఈ నెల 22 వరకు ఓటర్ల జాబితాలో సవరణలు చేయటం జరుగుతుందని అందోలు ఆర్డీవో పాండు అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత నెల 12 నుంచి ఈ నెల 5 వ తేదీవరకు ప్రి రివిజన్ నిర్వహించామని, అలాగే ఓటర్ల ముసాయిదాను ప్రచురించినట్లు తెలిపారు. అందోలు అసెంబ్లీ పరిధిలో మొత్తం 250866 ఓటర్లు ఉన్నారని చెప్పారు. కొత్తగా 7725 ఓటర్లు నమోదయ్యారని, ఈ మొత్తం జాబితాలో ఈ నెల 22 వరకు మార్పులు, చేర్పులు ఉంటాయని పేర్కొన్నారు. మృతి చెందినవారిని జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. అందోలులో అసెంబ్లీ ఎన్నికల వరకు 85 శాతం ఓటర్ నమోదు జరిగిందని, ఇది 90 శాతానికి వచ్చేలా అందరి సహకారం అవసరమని అన్నారు. ఓటు హక్కు ఆవశ్యకతను తెలియచెప్పేందుకు ఇప్పటికే కళాశాలలు, పాఠశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు తహశీల్దారు ఆంటోని పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

31 వరకు రాయితీ చలాన్ల గడువు పొడిగింపు

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సీపీ డా. అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించిందని ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు ఈనెల 31లోపు సద్వినియోగం చేసుకోవాలని సీపీ డా॥ అనురాధ కోరారు. గురువారం అమె సీపీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు అన్‌లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలన్నారు. ఈ చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చలన్ చెల్లించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనలకు రూ.80 శాతం రాయితీ, ఆర్టీసి బస్సులు, ఆటోలకు, తోపుడు బండ్లపై 90 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60 శాతం రాయితీ కల్పించడం జరిగిందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలన్నారు.

కలెక్టరేట్‌లో వడ్డె ఓబన్న జయంత్యోత్సవాలు

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 11, ప్రభాతవార్త: పట్టణంలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో గురువారం వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలను డిఆర్ఓ నగేష్ జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభించి ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న వీరోచిత యోధుడని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులస్తులను, గతంలో మరుగున పడిన చరిత్ర కారులను గుర్తించేలా వారిని స్మరించుకునేందుకు జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు లింగయ్య మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, టీజీవో జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, దుర్గా ప్రసాద్, గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

19వ తేదీవరకు ఓటరు నమోదుపై అవగాహన

జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 11, ప్రభాతవార్త: ఈ నెల 19వ తేదీ వరకు జిల్లాలోని పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, గేటెడ్ కమ్యూనిటీలను సందర్శించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సూచించారు. ఈఓఓలు, ఏఈఆర్ఓలు, బిఎల్ఓలు, మున్సిపల్ కమిషనర్లు గేటెడ్ కమ్యూనిటీల, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేసన్ అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించి పట్టణ ప్రాంత ఓటర్లకు అవగాన కల్పించడం జరుగుతుందన్నారు. జనవరి 12న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి ఓటరు జాబితాను చదివి వినిపించి జాబితాలో అర్హులు ఎవరైనా లేనట్లయితే ఓటరుగా నమోదుచేసుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డిలో 12న ఉదయం 9 గంటలకు పట్టణంలోని ఐబి నుంచి పాత బస్టాండ్‌వరకు యువ ఓటర్లు, కళాశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించనున్నారన్నారు. సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో మహిళలకు రంగవల్లి పోటీలు, కైట్ ఫెస్టివల్‌లు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 12 నుంచి 17వ తేదీవరకు నియోజకవర్గ కేంద్రాల్లో బైక్, సైకిల్ ర్యాలీలను నిర్వహించనున్మాన్నారు. 17న ట్రాన్స్‌జెండర్‌లు, సెక్స్ వర్కర్లకు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తారన్నారు. 18న జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కన్నారు. ఈ నెల 19వ తారీఖు వరకు స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులు వృద్ధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తారన్నారు. స్పెషన్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఈ నెల 22 వరకు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు.

ఫొటో/సిద్దిపేట-3 : సీపీకి పూల మొక్కను అందించి అభినందనలు తెలుపుతున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు

సీపీ అనురాధకు పూలమొక్క బహూకరణ

సీపీకి పూలమొక్కను అందించి అభినందనలు తెలుపుతున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు

సిద్దిపేట రూరల్, జనవరి 11, ప్రభాతవార్త : జిల్లా నూతన సీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డా॥ అనురాధను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గురువారం సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతరం సీపీ డా॥ అనురాధకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నాయకులు మొగిలి రాకేష్, తరుణ్‌గౌడ్ ఉన్నారు.

క్లీనెస్ట్ సిటీ అవార్డుకు ఎంపికైన హుస్నాబాద్ మున్సిపాలిటీ

హుస్నాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : స్వచ్ఛసర్వేక్షన్ 2023లో భాగంగా దేశంలోని అన్నిపట్టణాలతో హుస్నాబాద్ పోటీపడగా హుస్నాబాద్ మున్సిపాలిటీ క్లీనెస్ట్‌సిటీ 3వస్థాయి అవార్డుకు ఎంపికైనట్లు మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ తెలిపారు. మూడవసారి హుస్నాబాద్ అవార్డుకు ఎంపికకావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ అవార్డు వచ్చేందుకు కృషిచేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో పాటు వైస్ చైర్మెన్ అయిలేని అనిత(శ్రీనివాస్‌రెడ్డి,కౌనిలర్లు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో మెదక్ జిల్లా వాసి స్ఫూర్తికి రెండవ బహుమతి

మెదక్ అర్బన్, జనవరి11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5, 6వ తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాల్లో భాగంగా ఉపన్యాస పోటీల్లో మెదక్ జిల్లావాసి స్ఫూర్తి రెండవ బహుమతి గెలిచింది. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుమతితో డిసెంబర్ 22న మెదక్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఇదే నెల 5, 6వ తేదీలలో శిల్పారమం, హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా నుండి వివిధ అంశాలలో 34 మంది కళాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా అందులో నుండి స్ఫూర్తికి ఉపన్యాస పోటీల్లో రెండవ బహుమతి రావడం అభినందనీయమన్నారు. యువజన సర్వీసుల శాఖ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ జనవరి 12, 2024 ఉదయం 10.30 గంటలకు ఈమెకు డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు.

జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు సిద్దిపేట విద్యార్థి ఎంపిక

సిద్దిపేట రూరల్, జనవరి 11, ప్రభాతవార్త :
67వ జాతీయ స్థాయి పాఠశాలల క్రికెట్ పోటీలకు సిద్దిపేటకు చెందిన రోల్ల రుత్విక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ)కి ఎంపికైనట్లు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సోమశేఖర్, హైదరాబాద్ జిల్లా అండర్-17 క్రికెట్ కోచ్ ప్రదీప్‌లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన రుత్విక్ గత డిసెంబర్‌లో గద్వాలలో హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా హైదరాబాద్ జిల్లా కెప్టన్‌గా వ్యహరించినట్లు తెలిపారు. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రుత్విక్ ఈనెల 16 నుంచి 23 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్న అండర్-17 జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నాని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రుత్విక్‌ను సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్, క్రీడాకరులు అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

భారత ప్రభుత్వ కేంద్ర జాయింట్ సెక్రటరీ అజయ్‌గుప్త

వర్గల్, జనవరి 11 (ప్రభాతవార్త):
కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భారత ప్రభుత్వ కేంద్ర జాయింట్ సెక్రటరీ అజయ్‌గుప్త, అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్‌లు పేర్కొన్నారు. వర్గల్ మండలం చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. గడిచిన పదేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలను గ్రామ స్థాయిలో వివరించేందుకు ప్రధాని నరేంద్రమోడి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని, వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడంలేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ జయదేవ్, ఎపిడిఓ కౌసల్యాదేవి, డిఎంహెచ్ఓ కాశినాథ్, డిపిఎం విద్యాసాగర్, వాసుదేవ్, రీజినల్ మేనేజర్ అరుణ్‌జ్యోతి, ఎల్‌డిఎం సత్యజిత్, ఎస్‌బిఐ వర్గల్ శాఖ మేనేజర్ సాయికిరణ్, బ్యాంక్ ఆఫ్ బరోడా వర్గల్ శాఖ మేనేజర్ మౌనిక, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ హరిత, గ్రామ సర్పంచ్ బొడిగె లలిత శంకర్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గుప్త, ఎస్‌బిఐ ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ ఆఫీసర్ క్రాంతి, ఆఫీసర్ నర్సింహ్మారెడ్డి, బ్యాంక్ సిబ్బంది, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, బిజెవైఎం అధ్యక్షుడు రవీందర్‌గౌడ్, ఐకెపి ఎపిఎం యాదగిరి, సిసిలు నర్సింలు, భాస్కర్, సత్యనారాయణ, స్వామి, పద్మలత, సాయిలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ సెక్రటరీ అజయ్‌గుప్త

బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

రంగంపేట ప్రీమియర్ లీగ్ సీజన్-3ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

కొల్చారం, జనవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో గురువారం రంగంపేట ప్రీమియర్ లీగ్ సీజన్-3ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని, తద్వారా శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ధృడంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, నాయకులు రవితేజారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, డైరెక్టర్ గోపిగారి దుర్గేష్‌గౌడ్, ఉప సర్పంచి మచ్చ శ్రీనివాస్, బచ్చన్నగారి సత్యాగౌడ్, సంగమేశ్వర్, లక్ష్మణ్, గజిని వెంకట్‌గౌడ్, ప్రసాద్, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసి డ్రైవర్

సిద్దిపేట రూరల్, జనవరి 11, ప్రభాతవార్త : పట్టణానికి చెందిన అనూష హైదారాబాద్‌లో చదువుకుంటుంది. సంక్రాంతి సెలవుల నిమిత్తం గురువారం హైదారాబాద్ నుంచి సిద్దిపేటకు బస్సులో ప్రయాణించింది. తాను కూర్చున్నప్పుడు సెల్‌ఫోన్ సీటు కిందపడిపోయింది. అనూష సిద్దిపేట బస్టాండులో బస్సు దిగి చూసుకునేసరికి సెల్‌ఫోన్ కనిపించలేదు. వెంటనే ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించింది. తండ్రి సహకారంతో సిద్దిపేట మోడరన్ బస్టాండులో ఎంక్వైరీ కౌంటర్ వద్ద సమాచారంగా డ్రైవర్‌కు ఫోన్ చేశారు. డ్రైవర్ బాలకిషన్ బస్సులో వెతకగా అనూష కూర్చున్న సీటు కింద ఫోన్ దొరికింది. డిపో అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వరీ అధ్వర్యంలో ఖరీదైన ఫోన్‌ను అనుషకు అందజేశారు. డ్రైవర్ బాలకృష్ణకు అనుష కృతజ్ఞతలు తెలుపగా అసిస్టెంట్ మేనేజర్ తోటి ఉద్యోగులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ఎడిసి బాలకిషన్, నాగేందర్, స్టేషన్ మేనేజర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియునాయకులు

బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్

తొగుట, జనవరి 11, ప్రభాతవార్త: దేశంలో కార్మిక వర్గ పరిస్థితులు రోజు రోజుకూ దిగజారుతున్నాయని కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి పోరాటాలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. మండల స్థాయి సిఐటియు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అనేక పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను గుండుగుత్తగా కార్పోరేట్ ధనవంతులకు అప్పగిస్తూ లక్షల కోట్ల రూపాయాలు మాఫీ చేస్తూ దేశ సంపదను లూటీ చేస్తుందన్నారు. కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛినం చేసేలా కుల,మత వైశాల్యాలు సృష్టిస్తూ బిజెపి పరిపాలన చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గందె దింపడమే లక్ష్యంగా కార్మిక వర్గం పని చేయాలన్నారు. ఫిబ్రవరి 16 దేశ వ్యాప్తంగా పెద్దయెత్తున అందోళన కార్యక్రమంలో కార్మికులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం మండల సిఐటియు కన్వీనర్‌గా ఈ.వసంతను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శంకర్, నాగరాజు, ప్రభాకర్, స్వామి, మల్లేశం, ప్రవీణ, భాగ్యలక్ష్మి, స్వరూప, మహేశ్వరీ, లక్ష్మీ పాల్గొన్నారు.

నేషనల్ లెవెల్ లాంగ్‌జంప్‌కు వికాస్ స్కూల్ విద్యార్థి ఎంపిక

సిద్దిపేట అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త :
నేషనల్ లెవెల్ అండర్-16 లాంగ్ జంప్‌కు సిద్దిపేట వికాస్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రాహుల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మధుమోహన్ గురువారం తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని నేషనల్ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రవి, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం

గజ్వేల్, జనవరి 11 (ప్రభాతవార్త):
49వ జూనియర్ ఇంటర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలను గురువారం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి పక్కన గల మైదానంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన కబడ్డీ క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వేదిక కావడం అభినందనీయమన్నారు. ఈ కబడ్డీ పోటీలలో 33 జిల్లాల నుండి పాల్గొంటున్న యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు వెయ్యి మందికి పైగా క్రీడాకారులు కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నారని, వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికారు. గజ్వేల్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలు జరగడం గజ్వేల్‌కు గర్వకారణమని, గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేశారని గుర్తుచేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు ఏర్పాటు చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. నాలుగు రోజుల పాటు జరుగనున్న పోటీలకు సహకరించాలని ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ లింగం, రాష్ట్ర కబడ్డీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కాసాని వీరేశం, జ్యోతీశ్వర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఎంపిపి దాసరి అమరావతి, స్థానిక కౌన్సిలర్ శీర్ల శ్యామల కనకయ్య, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, నాయకులు విరాసత్‌అలీ, విష్ణువర్ధన్‌రెడ్డి, గంగిశెట్టి రవీందర్, గుంటుకు రాజు, హనుమంతరెడ్డి, ఉత్తునూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న న్యాయమూర్తి అనిత తదితరులు

విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

న్యాయమూర్తి అనిత

నర్సాపూర్, జనవరి 11, ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని న్యాయమూర్తి కె.అనిత పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని పిఎన్ఆర్ హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయమూర్తి కె.అనిత ను విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో, నిర్వాహకులు పల్లె నర్సింహారెడ్డి, ఆర్.లక్ష్మీరెడ్డి, అధ్యాపకులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, బాధ్య తలు, విధులపై అవగాహన కల్పించారు. అనంతరం సాంస్కృతిక సాంప్రదాయ వంటలు, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌రెడ్డి హైస్కూల్ ప్రిన్సిపాల్ పల్లె నర్సింహ్మారెడ్డి,లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి,ఇంచార్జీ ప్రిన్సిపాల్ లక్ష్మీరెడ్డి,కోర్టు పిసి అభిషేకం, పిఎన్ఆర్ హైస్కూల్ అధ్యాపక బృందం, విధ్యార్తిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుక

హుస్నాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవి,పాఠశాల డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలతో పాటు పతంగులు ఎగరవేశారు. విద్యార్థులు వేసిన ముగ్గులతో పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినిష్‌కుమార్‌తో పాటు అధ్యాపక బృంధం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో...

హుస్నాబాద్‌లోని మోడల్‌స్కూల్(ఆదర్శ)పాఠశాలలో గురువారం రోజున ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రిన్సిపాల్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు

మెదక్ రూరల్, జనవరి 11ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీవై పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి వనపర్తి రోహిత్ హాజరయ్యారు. పిల్లలకు సేఫ్టీ గైడ్ లైన్స్ సమాజంలో ఎలా ఉండాలని విద్యార్థులకు వివరించడానికి ముఖ్య అతిథిగా మెదక్ పట్టణ ఎస్ఐ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఎంతో ఓపికతో సహకరించడం జరిగిందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ముఖ్య అతిథులుగా చేతుల మీదుగా అందజేశారు. బీసీవై పార్టీ వనపర్తి రోహిత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా ముందుండాలని, మహిళలు పురుషులకు దేనిలో తక్కువకాదని, అన్ని రంగాలలో ఈ రోజు మహిళలు దూసుకెళ్తున్నారని, మహిళలు చదువు ద్వారానే ఉన్నతమ

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసిన వారికే ఓట్లు వేస్తాం : శంకర్ రావ్

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద నిరాహార దీక్షలో ప్రసంగిస్తున్న మజ్దూర్ యూనియన్ నేత శంకర్ రావ్ తదితరులు

అడ్డగుట్ట,జనవరి 11 ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వారికే వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు వేస్తామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సి.హెచ్.శంకర్ రావ్ పిలుపునిచ్చారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఆర్ఎఫ్.పిలుపు మేరకు గురువారం సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద నిర్వహించిన ఎస్.సి. ఆర్.మజ్దూర్ యూనియన్ చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసే వరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులంతా పోరాటం చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల లోపు నూతన పెన్షన్ విధానాన్నిరద్దు చేయకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కె.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, అదనపు కార్యదర్శులు ఉదయ భాస్కర్, రామక్రిష్ణ, కోశాధికారి సరోజిని రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి రవిందర్, మజ్దూర్ యూనియన్ నాయకులు వరప్రసాద్, ఖాజా బాబా, స్వామి, నర్సింహ్మారెడ్డి, యుగంధర్, బాల క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం చేయడం ఎంతో మేలు : జంపనప్రతాప్
కంటోన్మెంట్,జనవరి 11 ప్రభాతవార్త: ప్రతి నెల అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారి ప్రసాదంను భక్తులకు వితరణ చేయడం ఎంతో మంచిదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, 6వ వార్డులోని కట్టమైసమ్మ దేవాలయాలో ్ల ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ దైవ కార్యక్రమంలో ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గయ్య, రామారావు, ప్రేమ్‌కుమార్, అజిత్ కళ్యాణ్, నర్సింహ్మ,జాజుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గాలి పటాలను అందజేసిన జంపన
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ 1,3 వార్డులలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు, ఆయా కాలనీల్లో ్ల నివాసం ఉంటున్న చిన్నారులకు, కాలనీ వాసులకు, గురువారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ గాలిపటాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షెడ్రక్ పాల్గొన్నారు.

అక్రమంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు : పద్మసుందరి

అడ్డగుట్ట ఏసిఎస్ నగర్‌లో అక్రమంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లల్లో ్ల చేరిన వారిని బయటకు పంపించిన మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మసుందరి

అడ్డగుట్ట,జనవరి 11 ప్రభాతవార్త:
ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిబంధనలకు విరుద్ధంగా,అక్రమంగా ఆక్రమించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మసుందరి హెచ్చరించారు. అడ్డగుట్ట డివిజన్ ఏసిఎస్ నగర్‌లో ప్రభుత్వం స్థానిక లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించింది. అయితే కొందరి వ్యక్తులకు ఎసదరు ఫ్లాట్లను అలాట్ చేయకపోయినా తాళాలు పగులగొట్టి అక్రమంగా చొరబడ్డారని సమాచారం అందింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ పద్మఎసుందరి బస్తీలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లల్లో ్ల నాలుగు ఇండ్లలో అక్రమంగా చేరిన వారిని బయటికి పంపించి తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఐ.రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసుల ఆత్మ బంధువు ప్రొఫెసర్ హైమన్ డార్ప్

-అధ్యక్షుడు సాగబోయిన పాపారావు

ప్రొఫెసర్ హైమన్ డార్ప్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు చిత్రంలో పాపారావు

తార్నాక, జనవరి 11 ప్రభాతవార్త:
ఆదివాసుల ఆత్మ బందువు ప్రొ.హైమన్ డార్ప్ అని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సాగబోయిన పాపారావు పేర్కొన్నారు. ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట ఎఎస్‌యూ వర్కింగ్ ప్రసిడెంట్ పాపారావు ఆద్వర్యంలో ప్రొఫెసర్ హైమన్ డార్ప్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ట్స్‌కాలేజ్ సోషల్ సైన్స్ డీన్ ప్రొ.కుతాడి అర్జున్‌రావు హైజరై ప్రొ.హైమన్ డార్ప్ చిత్రపటానికి పాపారావుతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆస్ట్రేలియా నుంచివచ్చిన హైమన్ డార్ప్ ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయాలపై అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వచ్చారని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగేని ప్రవీణ్ కుమార్, బొచ్చు నరేష్, ఐపతిరావు, కల్తి వెంకన్న, సురేష్, కొరేంత సుగుణ, గడెం ప్రవీణ్, రేసు భావణ, తొడసం శ్రీవాణి, పెందూరు సోనాలి, డా. బొమ్మెర సమ్మన్న, వర్షిత్ రెడ్డి, శాస్త్రి తధితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ కమిటి
ప్రధాన కార్యదర్శిగా చంటి ముదిరాజ్ నియామకం
సైఫాబాద్, జనవరి 11 ప్రభాతవార్త: సమాచార హక్కు పరిరక్షణ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ నియమితులైనారు. ఈ మేరకు గురువారం కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్‌ముదిరాజ్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంటిముదిరాజ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ నియమనిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ, సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడతానని చెప్పారు.

రెండవసారి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

నిజాంపేట్, జనవరి 11, ప్రభాతవార్త
భారత ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2023కుగాను తెలంగాణ రాష్ట్రం 4 అవార్డులను దక్కించుకుంది. అందులో జాతీయస్థాయిలో ఒకటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కాగా జోనల్ స్థాయిలో మూడు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పోరేషన్, సిద్దిపేట మున్సిపాలిటీలు అవార్డులను దక్కించుకున్నాయి. గురువారం దేశ రాజధాని న్యూఢిల్లీలో భారత్ మండపం, ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ (ఐటిపిఓ), ప్రగతి మైదాన్‌లో అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్రమంత్రి, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్‌సింగ్‌పురి, రాష్ట్రమంత్రి గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖమంత్రి కౌశల్ కిషక్షర్ సమక్షంలో గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి మనోజ్ జోషి చేతుల మీదుగా మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, సిడిఎంఏ అడిషనల్ డైరెక్టర్ జాన్ శాంసన్, జిహెచ్ఎంసి కమీషనర్ రోనాల్డ్ రాస్, కమీషనర్ రామకృష్ణరావుతో కలిసి స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండవసారి జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే కాలంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ని క్లీన్ అండ్ గ్రీన్, మెడ్రన్ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తామని తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 కార్యక్రమ నిర్వహణకు, అదేవిధంగా కార్పోరేషన్ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తమ సలహాలు, సూచనలు, సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పోరేషన్ 33 డివిజన్ల కార్పోరేటర్లకు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులకు, సిబ్బందికి, శానిటేషన్ కార్మికులకు, సఫాయి మిత్రులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును అందుకుంటున్న మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి

ప్రభుత్వ ఉద్యోగుల పోస్టింగులు, ప్రమోషన్లలో బిసిలకు సామాజిక న్యాయం పాటించాలి

-బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

బిసి ఉద్యోగ సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న జాజులశ్రీనివాస్‌గౌడ్, బాలచారి, చంద్రశేఖర్‌గౌడ్ తదితర అతిథులు

హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 11 ప్రభాతవార్త :
తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో బిసి ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులు, ప్రమోషన్లలో రాష్ట్ర జనాభాలో 60శాతమున్న బిసిలకు జనాభా ప్రాతిపదిక పద్ధతిలో సామాజిక న్యాయం దక్కాలిందేనని స్పష్టం చేశారు. బిసి ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన హక్కు కోసం, ప్రమోషన్లలో రిజర్వేషన్ల సాధన, క్రిమిలేకర్ తొలగింపు తదితర సమస్యల పరిష్కారం కోసం బిసి ఉద్యోగులంతా కులాల, యూనియన్ల వారీగా విడిపోకుండా సంఘటితమై లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలని, ప్రభుత్వంలోని వివిధ కార్పోరేషన్లలో పనిచేస్తున్న బిసి ఉద్యోగులందరూ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు. ఇతర సంఘాల్లాగానే బిసి ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునివ్వాలని, జనాభా దామాషా ప్రకారం బిసిల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని జాజుల డిమాండ్‌చేస్తూ మూడునెలలో పదివేల మందిర బిసి ఉద్యోగ స:ఘాల ప్రతినిధులతో హైదరాబాద్‌లో భారీయెత్తున జాతీయ ఒబిసి ఉద్యోగుల మహాసభను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.బాలచారి, ఎం.చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు బిక్షపతి, కె.రామరాజు, వంశీధర్, ప్రేమ్‌సాగర్, మహేంద్రసాగర్, మల్లికార్జునయాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : ఎమ్మెల్సీ దయానంద్

కంటోన్మెంట్,జనవరి 11 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని, అందువల్ల ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్ గుప్త తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్తతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా సమితి ప్రతినిధులు మునిగండ్ల శ్రీనివాస్, గౌరిశెట్టి రాంబాబు, అమర్‌నాథ్, లింగేశ్, అజయ్, గంప చంద్రశేఖర్, శ్రీనివాస్,రాఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

1వ వార్డులో.. : అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు పెద్దతోకట్టలోని ముత్యాలమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు నంద కిషోర్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్, సదానంద్ గౌడ్,కుమార్, భారతీ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ అంథోనీ విద్యా సంస్థలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..

పేట్ బీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త
సెయింట్ అంథోనీ విద్యాసంస్థలలో గురువారం ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా రైతు, గ్రామీణ వేషధారణలో పాల్గొని తెలుగు సంప్రదాయం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాలురకు గాలి పటములు పోటీలు నిర్వహించారు. బాలబాలికలతో సంక్రాంతి సందర్భంగా తెలుగు సంప్రదాయంతో నృత్య ప్రదర్శన చేసారు విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఓబన్న జయంతి వేడుకలు..

కొంపల్లి, జనవరి 11, ప్రభాతవార్త
కొంపల్లి మున్సిపాలిటీలో గురువారం వడ్డెర సంఘం వారి ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 217వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి వడ్డెర ఓబన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బాలయ్య, తిరుపతి, వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు రాముగౌడ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బైకుదొంగలు అరెస్ట్

బైకు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

ముషీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను ముషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముషీరాబాద్ సీఐ డి.వెంకటరెడ్డి తెలిపిన కథనం ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన మహ్మద్ ముబిన్(23), బోరబండకు చెందిన మహ్మద్ ఇంతియాజ్ పాషా (20), భోలక్‌పూర్‌కు చెందిన ముస్తాఫా అలీ (20) అనే ముగ్గురు యువకులు పార్కు చేసి ఉన్న బైకులను దొంగిలించి ముషీరాబాద్ బంగ్లాదేశ్‌మార్కెట్‌కు చెందిన మహ్మద్ అబ్రర్ హుస్సేన్ (23), రిజ్వాన్ అలీ(21), అబ్దుల్ సలాం (34) అనే స్క్రాప్ వ్యాపారులకు అమ్ముతూ ఉన్నారు. బైకులు పోగొట్టుకున్న బాధితుల నుండి ఫిర్యాదులు అందుకున్న పోలీసులు నిర్దిష్టమైన సమాచారం మేరకు వీరిపై నిఘా పెట్టి బుధవారం రాత్రి భోలక్‌పూర్‌లోని వైట్ హౌస్ వద్ద వీరిని పట్టుకుని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి మూడు బైకులకు సంబంధించిన స్క్రాప్ మరియు ఒక బైకు స్వాధీనం చేసుకుని, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పిట్టి కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు

తార్నాక, జనవరి 11 ప్రభాతవార్త: ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదం...విధులకు ఆటంకం కల్గించిన ఓ వ్యాపారికి కోర్టు రెండు రోజుల జైలు విధించింది... ఒ.యూ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. హబ్సిగూడ స్ట్రీట్ నెం.8లో ఫుట్‌పాత్‌లు, పార్కింగ్ ప్రాంతాల్లో వ్యాపారాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారు. ఈ క్రమంలో నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్‌లపై వెలసిన వాటిని మంగళవారం తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో హబ్సిగూడకు చెందిన పుల్లగూర సూర్యనారాయణ (30)షాపు ముందు ఉన్న వస్తువులను కూడ తొలగిస్తుండగా పోలీసు సిబ్బందిపై ఆయన బూతు మాటలు తిడుతూ భీభత్సం సృష్టించాడు. దీంతో వారు ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు గురువారం 8 ఎంఎం స్పెషల్ కోర్టులో సూర్యనారాయణను హాజరుపరుచగా మెజిస్ట్రేట్ పద్మజ అతనికి రెండు రోజుల జైలుతో పాటు రూ.50 జరిమానా విధించారు.

చైన్ స్నాచింగ్ పాల్పడే నిందితుడి అరెస్ట్

కంటోన్మెంట్, జనవరి 11 ప్రభాతవార్తః నడుస్తున్న రైలులో నుండి చైన్ స్నాచింగ్‌కు పాల్పడే వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వేస్ అడిషనల్ డీజీ మహేష్ భగవత్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ న్యూబోయిగూడలో నివాసం ఉండే రాఘవులు కుమారుడు చిన్నయ్య వీర రాఘవులు ఆకాశ్ (23) జెప్టో డెలివరి బాయ్‌గా పనిచేసేవాడు. బుదవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న చిన్నయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా నడుస్తున్న రైలులో కిటికి వద్ద కూర్చున్న మహిళ ప్రయాణికుల వద్ద నుండి మెడలోని గొలుసులను తెంపు కుంటాడు. అప్పటికే రైలు వేగంగా ఉండడంతో నిందితుడు తేలిగ్గా తప్పించుకునేవాడు. 5 కేసుల్లో నిందితుడిగా ఉన్న ఇతని వద్ద నుండి 14 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గంజాయికి అలవాటు పడి నేరాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బిజెపికి మాజీ మంత్రి ముకేశ్‌గౌడ్ కుమారుడు రాజీనామా

హైదరాబాద్, జనవరి 11ప్రభాతవార్త

విక్రంగౌడ్

లోక్‌సభ ఎన్నికల ముందు బిజెపికి షాక్ తగిలింది. బిజెపికు దివంగత మాజీ మంత్రి ముకేశ్ గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్ రాజీనామా చేశారు. గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ఆయన..రాజీనామా లేఖను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి పంపించారు.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నా విక్రమ్‌గౌడ్ గత అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ టిక్కెట్ ఆశించారు. కానీ అధిష్టానం ఆయనకు మొండి చెయ్యి చూపడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విక్రమ్‌గౌడ్‌కు నచ్చజెప్పారు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తారని విక్రమ్‌గౌడ్ ఆశించారు. కానీ పార్టీ నుంచి ఎటువంటి హామీ రాకపోవడంతో బిజెపిని వీడాలని డిసైడ్ అయ్యారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా విక్రమ్‌గౌడ్ రాజీనామా లేఖలో పలు అంశాలపై మాట్లాడారు.. పార్టీలో సరైన ప్రోత్సాహం లేదని..కొద్ది మందికే అన్ని పదవులు అన్నట్టుగా వ్యవహారం సాగుతోందన్నారు. గ్రూపులను కాకుండా పార్టీనే నమ్ముకున్న తనలాంటి వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నా పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని విక్రమ్‌గౌడ్ తన లేఖలో పేర్కొన్నారు. ఆయన త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశముంది.

ఈనెల 21న " లవ్ మై ఇండీ డాగ్‌షో "

-బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల
హైదరాబాద్, జనవరి 11,ప్రభాతార్త:
నగరంలోని మొట్టమొదటి పురాత జంతు సంక్షమ సంస్థలలో ఒకటైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ "లవ్ మై ఇండీ డాగ్‌షో "రెండో ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈమేరకు గురువారం బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు దోమలగూడలోని చైతన్య విద్యాలయంలో ఈషోను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈషో ద్వారా దేశీ శునకాలపై దృష్టి దృష్టిమల్లించడం, వాటి దత్తత ప్రోత్సహించడం చేస్తామన్నారు. పెంపుడు కుక్కల జాతులతో పోలిస్తే ఈఇండీయ కుక్కలు (వీధికుక్కలు) చలా బలైమనవన్నారు.వాటికి విశ్వాసం, విధేయత చెప్పుకోదగినవిగా ఉంటాయన్నారు. కుక్కలు పెంచుకునేవారు తమ శునకాల సాహసాలను పంచుకోవడానికి ఈప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి : కొలను శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి 11, ప్రభాతవార్త
అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మేడ్చల్ మల్కాజగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నిజాంపేటలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపుతూ సమాజం కోసం ఉత్తమ పౌరులను అందిస్తున్నారన్నారు. విద్యార్థుల్లో నిక్షిప్తమై ఉన్న వివిధ రకాల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ కేవలం పాఠ్యాంశాల మీదనే కాకుండా సహ పాఠ్య కార్యక్రమాలలో కూడా సాంస్కృతిక, క్రీడా రంగాల్లో విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభత్వు ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

2024 నూతన సంవత్సర బహుమతుల పంపిణీ

పేట్ బషీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రిస్మస్, 2024 నూతన సంవత్సర బహుమతులను ఎన్‌సిసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 177 ప్రెసిడెన్సీ అవెన్యూ, పేట్‌బసీరాబాద్‌లో పంపిణీ చేశారు. ఎన్‌సిసి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాంపాల కొలక లూరి నివాసం, ఎన్‌సిసి జాతీయ పరిపాలనా కార్యాలయంలో ఈ కార్యక్రమం గురువారం జరిగింది. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు సీఎం క్రిస్మస్, నూతన సంవత్సర బహుమతులును అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి సంజీవ్ తెనాలి, జాతీయ ఉపాధ్యక్షురాలు రెవ, బ్రైటీ బ్యూలా, వ్యవస్థాపక అధ్యక్షుల కార్యాలయ సభ్యురాలు గ్రేస్ మ్యాథూస్, జాతీయ బాలల విభాగం అధ్యక్షురాలు ప్రిసిల్లా, రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు పింగిళి శామ్యుల్, టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెవ, యేసుదాస్, దైవసేవకులు సురేంద్ర, శాంత తదితరలు పాల్గొన్నారు.

వివిధ కార్యకలాపాలను విస్తరించడమే లక్ష్యం

శామిర్ పేట జనవరి11,ప్రభాతవార్త : పలు రంగాల్లో అగ్రగామిగా ఉన్న సన్మిత్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ త్వరలో ఒక బయో సిఎన్జీ ప్లాంటు పెట్టేందుకు సిద్ధమవుతోంది.అందుబాటులో రవాణ పథక కింద సుస్థిర ప్రత్యామ్నాయంలో భాగంగా దిన్ని ఏర్పాటు చేస్తున్నారు.డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ ప్రతిపానను అంగీకరించారు.త్వరలోనే దీనిపై కంపెనీ తన పని ప్రారంభించనుంది రాబోయే రెండు మూడెళ్లలో తన వ్యాపార కార్యకలాపాలను బహుముఖంగా విస్తరించాలన్న కంపెనీ ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక

కుకునూరుపల్లిలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగార్వాల్

కొండపాక, జనవరి 11, ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజ్ఞాన బాండగారాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం కుకునూరుపల్లిలో సర్పంచ్ పొల్కంపల్లి జయంతి ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దిన పత్రికలు, వార పత్రికలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించి, 10వ తరగతి విద్యార్థులను ప్రశ్నల డిగి సమాధానాలు ఆడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ముందుస్తుగా ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంపిఓ వీర్రాజు, పిఆర్ ఎఈ తిరుపతి రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్, ఎంపిటీసీ భూరమైన భూములు గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ అమరేందర్, పొల్కంపల్లి నరేందర్, మల్లం ఐలయ్య, సంతోష్, శ్రీధర్, రాజు, హెచ్ఎం సత్తయ్య, ఉపాధ్యాయ బృదం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను సర్వే చేయాలి : ఎంపిపి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దశంకరంపేట, జనవరి 11 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ భూములపై సర్వేచేసి ఆక్రమణల నుండి కాపాడాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ భూములపై సర్వేచేయాలని కోరుతూ తహశీల్దార్ గ్రేసీబాయికి పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పట్టణంలోని సర్వే నెంబర్లు 237, 238, అతిథిగృహం ఉన్న సర్వే నెంబర్ 254, తిరుమలాపూర్‌లోని సర్వేనెంబర్ 1లోగల ప్రభుత్వ భూములను సర్వే చేసి ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఆయన కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆక్రమణ దారులకు వత్తాసు పలికిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లోఉన్న కళ్యాణలక్ష్మీ చెక్కులను కూడా లబ్ధిదారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, కోఆప్షన్‌సభ్యులు యాదుల్ హుస్సేన్, నాయకులు కోణం అంజయ్య, రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రిసోర్స్‌పర్సన్‌లు

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసిన ఆర్పీలు

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 11, ప్రభాతవార్త: సంగారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను రిసోర్స్ పర్సన్‌లు (ఆర్పీలు) గురువారం మర్యాదపూర్వంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్పీలు పెండింగ్ వేతనాలను ఇప్పిచాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. బకాయి వేతనాలు ఇప్పంచేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆర్పిలు పేర్కొన్నారు.

బైండ్ల సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన వేముగంటి కుమారస్వామి

నియామక పత్రం అందుకుంటున్న వేముగంటి కుమారస్వామి

హుస్నాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : జిల్లాలోని బైండ్ల సామాజిక వర్గానికి చెందిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు తనవంతు కృషి చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడతానని బైండ్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముగంటి కుమారస్వామి అన్నారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కొమురవెళ్ళి పుణ్యక్షేత్రంలో జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగినట్లు కుమారస్వామి తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏమల్ల గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్ హాజరై కుమారస్వామిని ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందచేసారు. ఉపాధ్యక్షులు సుధాకర్, పర్శరాములు, సంయుక్త కార్యదర్శులుగా ఉప్పసూదుల ప్రశాంత్, దుబ్బాఇ రజినీకాంత్, మిట్టపల్లి ప్రసాద్, బచ్చల శంకర్, వేముగంటి రాజు, ఈ సందర్భంగా అధ్యక్షులుగా మారుపాక శివకుమార్, ప్రధానకార్యదర్శిగా మిట్టపల్లి భరత్‌కుమార్, కోశాధికారిగా మిట్టపల్లి రాంబాబు, సహాయ కార్యదర్శిగా బచ్చల బిక్షపతి, ఉప్పసూదుల బలక్రిష్ణ, దుబ్బాసి రాజు, డబ్బెట రమేష్, వేముగంటి వెంకటేశ్, కార్యవర్గ సభ్యులుగా వేముగంటి శ్రీను, దుబ్బాసి రమేష్, మిట్టపెల్లి నర్సయ్య, వేముగంటి సాయికమార్, మిట్టపల్లి రవి, బచ్చల అంజీ, మిట్టపల్లి సాయిశంకర్ తదితరులున్నారు.

ముగ్గుల పోటీలో అంగన్‌వాడీ టీచర్‌కు రెండవ బహుమతి

చిన్నశంకరంపేట, జనవరి 11, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో చిన్నశంకరంపేటకు చెందిన అంగన్‌వాడీ టీచర్ మాలతి రెండవ బహుమతిని అందుకున్నారు. విజేతగా నిలిచిన మాలతికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సతిమణి శివాని చేతుల మీదుగా రూ.7500 రుపాయల నగదు పురస్కారంను అందించారు. పట్టణ సర్పంచి రాజిరెడ్డి, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ రాధిక కుమార్‌గౌడ్, సీడీపీవో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు శివకుమారి మాలతిని అభినందించారు.

ముగ్గుల పోటీలో రెండవ బహుతమతి అందుకుంటున్న మాలతి

ముగిసిన శ్రీగురు కృష్ణానంద సరస్వతిస్వామి ఆరాధన ఉత్సవాలు

కొల్చారం, జనవరి 11 ప్రభాతవార్త: రంగంపేట ఆశ్రమంలో శ్రీగురు కృష్ణానంద సరస్వతిస్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజైన గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతారెడ్డి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రంగంపేట గ్రామ శివారులోని మదనానంద ఆశ్రమంలో శ్రీ గురు కృష్ణానంద సరస్వతి స్వామి ఆరాధన మహోత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా కొనసాగాయి. చివరిరోజు ఆశ్రమ సన్నిధానంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి ఆధ్వర్యంగలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు మాధవానంద సరస్వతిస్వామి ప్రవచనాలను వినిపించారు. ఈ సందర్భంగా ఆశ్రమ భక్తబృందం ఎమ్మెల్యే సునీతారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కార్యక్రమంలో ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్, రంగంపేట సర్పంచి బండి సుజాత రమేష్, ఎంపీటీసీ గోకని మాధవి రాజాగౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్‌గుప్త, కొల్చారం మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ యువనాయకులు రవితేజా రెడ్డి, గజిని వెంకట్‌గౌడ్, సంగాయిపేట గ్రామ సర్పంచి పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, రంగంపేట ఉప సర్పంచి మచనచ శ్రీనివాస్, ర ంగంపేట పీఏసీఎస్ చైర్మన్ మోత్కు మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ గోపిగారి దుర్గేష్‌గౌడ్, పైతర చంద్రశేఖర్‌రెడ్డి, తుక్కాపూర్ సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, బచ్చన్‌గారి సత్యాగౌడ్, కొమ్ముల సాయిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు, మాధవానంద స్వామి శిష్య బృందం, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ జంధ్యాల బిజి తిలక్

విశ్వవిద్యాలయాలు జ్ఞాన కేంద్రాలుగా ఉండాలి : ప్రొ. తిలక్

వటాన్‌చెరు, జనవరి 11, ప్రభాతవార్త: విశ్వవిద్యాలయాలు జ్ఞాన సముపార్జన కేంద్రాలుగా ఉండాలని యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఇండియా పూర్వ ఉప కులపతి ప్రొ. జంధ్యాల బిజి తిలక్ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆయన విశ్వవిద్యాలయాలు అంతరించిపోతున్న జాతులు అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. విజ్ఞాన వృద్ధిని పెంపొందించడానికి, మేధో ఉత్తేజాన్ని అందించడానికి విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని అధ్యాపకులు విద్యార్థులకు ఆయన నొక్కి చెప్పారు. పరిపుష్టమైన ఆర్థిక వనరులు, అధ్యాపకులకు మంచి వేతనాలు, విశ్వవిద్యాలయాలను పనరుజ్జీవింపచేయడంలో తోడ్పడుతాయన్నారు. ఆధ్యాపకుల నియామకంలో వైవిధ్యం ఉండాలని, వారు విధ్యార్థులతో మమేకం కావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చేప్పారు. అలాగే వ్యక్తులు, సమాజం, రెండింటికి అధిక రాబడినిచ్చేలా ప్రజా ప్రయోజనంగా ఉన్నత విద్యలో పెట్టుబడి పెట్టడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్‌జోస్ అతిథిని పరిచయం చేయగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ దీప్సీఖా సాహూ వందన సమర్పణతో ముగిసింది. ఈ అతిథ్య ఉపన్యాసానికి మంచి స్పందన లభించింది. ప్రొఫెసర్ తిలక్ వారి సందేహాలను నివృత్తి చేయడమేగాక, విశ్వవిద్యాలయాల భవిష్యత్తుపై లోతైన అవగాహనను కల్పించారు. సోషియాలజీ విభాగం క్లిష్టమైన ఆలోచనలను ప్రేరెపించే, ముఖ్యమైన సామజిక సమస్యలపై అర్థవంతమైన చర్చలను ప్రోత్సహించే కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితిగా పెట్టుకుంది.

వడ్డె ఓబన్నకు ఘన నివాళులు

కొండపాక, జనవరి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెలికట్ట చౌరస్తా వద్ద గురువారం వడ్డెర సంఘం జిల్లా నాయకుడు రెపాక స్వామి ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. వడ్డె ఓబన్న ప్లెక్సీకి పాలభిషేకం చేసి, పూలమాలలువేసి ఘనంగా నిర్వహించి నివాళలర్పించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరల అస్థిత్వం, అభివృద్ధి కోసం చేసిన కృసిని గుర్తు చేసుకున్నారు. అయన బాటలో అందరం నడవాలని కోరారు. కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్, మల్లయ్య, రాజు, కనకయ్య, పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న పోరాటం మరువలేనిది : నీలం మధుముదిరాజ్

వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుర్పిస్తున్న దృశ్యం

వటాన్‌చెరు, జనవరి 11, ప్రభాతవార్త: ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటంచేసిన వడ్డే ఓబన్న సేవలు మరువలేనివని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకుడు నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. వడ్డే ఓబన్న 217 జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలోని నీలం మధు తన కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాల్యమిత్రుడిగా, ముఖ్య అనుచరుడిగా, సేనాధిపతిగా చిన్న, సన్నకారు రైతులను వేధిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబావుట ఎగుర వేసిన మహానీయుడు వడ్డే ఓబన్న అన్నారు. ఈ కార్యక్రమంలో వలేపు వెంకటేష్, మంజలి, శ్రీనివాస్, ఈశ్వర్, రాజు, నగేష్, రాము, రాయుడు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లాల్‌బహదూర్ శాస్త్రి వర్ధంతి

హుస్నాబాద్, జనవరి 11, ప్రభాతవార్త : సరస్వతి విశుమందిర్ పాఠశాలలో గురువారం రోజున దేశ రెండవ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అదే పాఠశాలలో వివేకానంద జయంతి వేడుకలు సైతం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో విభాగ్ ఉపాధ్యక్షులు చిట్టి దేవేందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

తునిక శ్రీనల్లపోచమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ. 7.56 లక్షలు

కౌడిపల్లి, జనవరి 11. ప్రభాతవార్త: తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ. 7.56 లక్షలు వచ్చినట్లు ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం శ్రీనల్లపోచమ్మ ఆలయంలో ఉమ్మడిజిల్లా దేవాదాయ ధర్మాదాయా అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఈవో మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఆదాయం 7,56,130 ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఈవో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఆరు నెలలకు సంబందించి ఆలయ హుండీ లెక్కింపు చేయడం జరిగిందన్నారు. వచ్చిన ఆలయ హుండీ ఆదాయం ను అమ్మవారి ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బండ సాయాగౌడ్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ప్రదాన అర్చకులు శివప్ప . ఆలయ కమిటీ డైరక్టర్లు, పాల్గొన్నారు.

తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు జెట్టింగ్ శివసాయి

బిసి కాలనీలో సమస్యలు... ఇబ్బందుల్లో ప్రజలు

వటాన్‌చెరు, జనవరి 11, ప్రభాతవార్త: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలని ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావొస్తున్న ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని బీసీ కాలనీ ప్రజలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెట్టింగ్ శివసాయికి సమస్యలను తెలియచేశారు. బీసీ కాలనీకి ఇప్పటి వరకు డ్రైనేజీ, రోడ్లు, విధిదీపాలు, మంచి నీరు సౌలభ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శివసాయి మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేస్తారు కాని కాలనీ అభివృద్ధి పట్టించుకోరా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ గత 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉంది కానీ బీసీ కాలని అభివృద్ధి చెందలేదని, బిఆర్ఎస్ నాయకులు కాలని, కృషి కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ కాలనీ ప్రజలకు డ్రైనేజీ, రోడ్లు, తాగడానికి మంచి నీరు, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఫొటోగ్రాఫర్ల మండల కార్యవర్గం ఎన్నిక

కొండపాక, జనవరి 11, ప్రభాతవార్త : ఫొటోగ్రాఫర్ల సంఘం మండల కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలయంలో సమావేశం ఏర్పాటుచేసి నూతనకార్యవర్గం ఎన్నుకున్నట్లు సంఘం సలహాదారుడు జంజిరపు సంజీవ్ తెలిపారు. అధ్యక్షులుగా బ్రహ్మచారి, ఉపాధ్యక్షుడుగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా కృష్ణ, సలహా దారులుగా జంజిరపు సంజీవ్, పంబాల సురేందర్, కిషన్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బ్రహ్మచారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తనవంతు మరింత కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేశం, లక్ష్మణ్, రవి, సంపత్, స్వామి, నరేష్, విష్ణు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

సిద్దిపేట అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త: చదువు, క్రీడలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో రాణిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని వికాస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుమోహన్ అన్నారు. గురువారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులు పలువురిని ఎంతగానో అకట్టుకున్నాయి. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో బిజెపి బైక్ ర్యాలీ

జహీరాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

జహీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: రామమందిర సన్నాక ర్యాలీని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో బిజెపి నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్‌లోని అయోద్యలో పట్టణంలోని ఘర్ దాబా నుంచి జాతీయ రహదారి మీదుగా బైక్‌ర్యాలీ రామ నామ స్మరణతో కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు కృష్ణారరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలకు గుర్తింపు చిరకాలం ఉంటుంది

నర్సాపూర్, జనవరి 11, ప్రభాతవార్త: ఉద్యోగులు, ఉపాధ్యాయలు చేసే సేవలకు గుర్తింపు చిరకాలం ఉంటుందని తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గుండం మోహన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల బదిలీ అయిన శ్రీశైలం వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుండం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీలు, ఉద్యోగ విరమణ చెందడం వల్ల వెళ్లిపోయినా సమాజం వారి కృషిని గుర్తు చేసుకుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కాగజ్ మద్దూర్ పాఠశాలతో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. కాగజ్ మద్దూర్ పాఠశాల ఉపాధ్యాయులు నిబద్ధతో పని చేస్తారని బదిలీ అయిన ప్రదానోపాధ్యాయుడు శ్రీశైలం అభిప్రాయపడ్డారు. తన ఉద్యోగ కాలంలో పాఠశాల కొంపౌండ్ వాల్, తదితర మౌళిక సమస్యలను సమాజ సహకారంతో తీర్చగలిగినట్లు చెప్పారు. ఉద్యోగ జీవితాల్లో బదిలీలు సాదారణమని సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు నాజియాతబస్సుమ్ అన్నారు. పాఠశాలలో గతంలోపని చేసిన వారందరు ఎదో ఒక రకంగాతమదైన ముద్ర వేశారని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ సూర్యప్రకాష్‌రావు చెప్పారు. పాఠశాలకు శుక్రవారం నుండి సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ముగ్గుల పోటీలు, పతంగుల పండగను నిర్వహించారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సూర్యప్రకాషనరావు, యూసుప్, షరీఫ్, వెంకటేశ్వర్‌రావు, మహెందర్‌రెడ్డి, శ్రీనివాస్, సురేశ్‌కుమార్, అప్పలనాయుడు, కవిత, నర్సింలు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం ను సన్మానిస్తున్న దృశ్యం

సంక్రాంతి సంబరాలను జరుపుకుంటున్న విద్యార్థులు

బ్రాహ్మణపల్లిలో సంక్రాంతి సంబరాలు

నర్సాపూర్ రూరల్, జనవరి 11, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధి బ్రాహ్మణపల్లిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలిసి రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు చేసి, కోలాటం ఆడి అలరించారు. పాఠశాల ఆవరణలో పాలు పొంగించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి, విజేతలుగా నిలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పంటలు ఇంటికి వచ్చిన వేళ జరుపుకునే ఈ పండుగ సందర్భంగా ప్రజలందరి కడుపు నిండేలా ప్రతి సంవత్సరం సమృద్ధిగా పంటలు పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు శ్రీశైలం, మల్లయ్య, శివశంకర్, శ్రీనివాస్, జగదాంబ, ఉపేందర్, హైదర్, షరిఫ్, శివపార్వతి, శేఖర్, నీలిమ, గోపాల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న దృశ్యం

కోహేడ, జనవరి 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్రీరాములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో/కొండపాక, 4-కొండపాక పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి : ఎంపిడివో

కొండపాక పాఠశాలలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం

కొండపాక, జనవరి 11, ప్రభాతవార్త : విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపిడిఓ రాంరెడ్డి సూచించారు. గురువారం కొండపాక బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు విఠల్‌నాయక్, సంద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అశ్రద్ధ, అలసత్వాన్ని భోగి మంటలో వదిలేసి శ్రద్ధతో, అంకితభావంతో చదివి ఉత్తమ పలితాలు సాధించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు సంక్రాంతి సెలవుల తర్వాత నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరై మంచి పలితాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు కచ్చితత్వాన్ని అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. హెచ్ఎం విఠల్‌నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాములు, రఘువర్దన్‌రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాలమల్లయ్య, సత్యలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పిడి నల్ల భాస్కర్‌రెడ్డి, శ్రీలత, శోభరాణి, తిరుపతి, బాలకిషన్, వెంకట్ నారాయణ, రవీందర్‌రెడ్డి, భాలకిషన్, కనకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పుల్ల ఐశ్వర్య సాహిత్య పురస్కారానికి ఎంపిక

కొండపాక, జనవరి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని సిర్సనగండ్ల ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పుల్ల ఐశ్వర్యకు సాహిత్య పురస్కారం వరించిందని పాఠశాల ఉపాధ్యాయుడు విజయేందర్ రెడ్డి తెలిపారు. కొన్ని రోజులు క్రితం హైదరాబాద్‌కు చెందిన మాచిరాజు బాలసాహిత్య పీఠం వారు నిర్వహించిన బాలసాహిత్య ఆధ్వర్యంలో ఉత్తమ కథలు రాసిన 20 మంది బాలలను తెలుగు రాష్ట్రాల నుండి ఎంపిక చేశారని తెలిపారు. పుల్ల ఐశ్



మాట్లాడుతున్న తహసీల్దార్ సంజీవరావు

అర్హులందరూ ఓటర్లుగా నమోదు కావాలి

ఝరాసంగం, జనవరి 11, ప్రభాతవార్త: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంజీవరావు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ వరకు ఓటరు నమోదు, ఓటులో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. మృతి చెందిన వారి పేర్లను ఓటరు లిస్టు నుంచి తొలగించడం జరగుతుందన్నారు. ఈ నెల 20, 21 తేదీన స్పెషల్ డేటా కాపిటల్ డీవైసర్ ఏర్పాటు చేయడం జరగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యూసీన్, ఆర్ఐ రామారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 22వ తేదీలోగా ఓటు నమోదు చేసుకోవాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ భానుకిరణ్

న్యాల్‌కల్, జనవరి 11, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ భానుకిరణ్ సూచించారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పొప్పులు ఉంటే మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం జనవరి 22వ తేదీ వరకు ఉందన్నారు. ఈ నెల 12వ తేదీన గ్రామపంచాయతీలలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల సమక్షంలో బిఎల్ఓలు ఓటర్ లిస్టును చదివి వినిపించే కార్యక్రమం ఉంటుందని గుర్తు చేశారు.

సైన్స్ ఉపాధ్యాయినికి సన్మానం

సైన్స్ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న టిపిటిఎఫ్ బృందం

మునిపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో టీచర్ ఎగ్జిబిట్‌లో మండలంలోని తాటిపల్లి పాఠశాల సైన్స్ ఉపాధ్యాయిని సుశీల ప్రదర్శించిన ఎగ్జిబిట్ రెండవ బహుమతిని అందుకున్నారు. సైన్స్ అంటే భయపడే విద్యార్థులకు సైన్స్ బోధనలో వినూత్నంగా ఆలోచించి సైన్స్‌ను ఆటపాటలతో విద్యార్థులకు నేర్పుతున్న సుశీలను జల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి, అదనపు కలెక్టర్‌లు ఘనంగా సన్మానించి బహుమతిని అందచేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలి లక్ష్మణ్, ఫిరంగుల గోపాల్‌లు ఆకాక్షిస్తూ ఉపాధ్యాయిని సుశీలను ఘనంగా సన్మానించారు.

మండలంలో ఘనంగా సూన్యం అమావాస్య

న్యాల్‌కల్‌లో పొలాల వద్ద సూన్యం పూజలు చేస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, జనవరి 11, ప్రభాతవార్త: మార్గశిర మాసంలో వచ్చే అమావాస్యను రైతులు సూన్యం అమావాస్యగా జరుపుకుంటూ ఉంటారు. ఇందులో భాగంగా గురువారం అమావాస్యను సూన్యం అమావాస్యగా రైతులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ప్రతి రైతు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి ఇండ్లలో వండుకున్న బజ్జికూర (అన్ని రకాల కూరగాయలతో), జొన్నరొట్టెలు, పాయసం, తీపి పదార్థాలను వ్యవసాయం భూమిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు, బందువులు, సోదరులతో సామూహిక భోజనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు సూన్యం అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ భూమిలో పూజలు నిర్వహించి ఓలేల్‌గో, సంగం పోలిగో అంటూ నినాదాలు చేస్తూ తమ వ్యవసాయ భూమి చుట్లూ పూజలో వినియోగించిన నీటిని చుల్లూతూ ప్రదక్షిణలు చేశారు. ఆయా గ్రామాల్లో గురువారం పండగ వాతావరణం కానవచ్చింది.

నాగల్‌గిద్ద మండలంలో...

ఊట్‌పల్లిలో పొలాల అమావాస్యను జరుపుకుంటున్న రైతులు

నాగల్‌గిద్ద, జనవరి 11, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం పొలాల అమావాస్యను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ పొలాల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్లలో వండుకుని వెళ్లిన బజ్జి కూర, పిండి పదార్థాలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సామూహిక భోజనాలు చేశారు.

ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్

కంది, జనవరి 11, ప్రభాతవార్త: ఈ నెల 22వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం ఉందని తహసీల్దార్ పేర్కొన్నారు. గురువారం కందిలోని రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీలలో స్పెషల్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరూ ఓటను హక్కును నమోదుచేసుకునేందుకు అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

మెదక్ అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని ప్రముఖ సిద్ధార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో మెదక్ శాసన సభ్యులు డా. మైనంపల్లి రోహిత్ సతీమణి శివాణిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివాణిరెడ్డి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్రాంతిని పురస్కరించుకుని పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పలురకాలుగా వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. భోగి పర్వదినం రోజు చేసే భోగి మండటతో పాటు చిన్నారులకు భోగి పండుగల కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ముగ్గుల పోటీల్లో భాగంగా మొదటి బహుమతి అవంతి గెలుచుకోగా, రెండవ బహుమతి మాలతి, మూడవ బహుమతిగా వారణాసి సౌమ్య, పి.సౌమ్య, శిరీష గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చౌదరి, సంధ్యారాణి, పాపన్నపేట ఎంపీపీ చందనా ప్రశాంత్‌రెడ్డి, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యంగౌడ్, అవారి శేఖర్, దాయర లింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సురేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు బట్టి సులోచన, జ్యోతి, హరిత, కీర్తి రితీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, డా. పవన్, భూపతి, హరిత, గూడూరి శంకర్‌గౌడ్, పిల్లి కొట్టాల్ నాగరాజు, సంగమేశ్వర్, సాయి, రమేష్, దేవులాతో పాటు సిద్ధార్థ్ పాఠశాల సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

డీసీసీ మాజీ కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడిని సన్మానిస్తున్న మహారాజ్

వార్షికోత్సవంలో పాల్గొన్న డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి

నారాయణఖేడ్, జనవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని తుర్కాపల్లి గ్రామంలో కొకణం దాస్‌మహారాజ్ 95వ వార్షికోత్సవ కార్యక్రమంలో డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొకణం దాస్‌మహారాజ్, ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు పి.చంద్రశేఖర్‌రెడ్డికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.సుధాకర్‌రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ దత్తు గౌడ్, శంకర్ ముదిరాజ్ తాలుకా అధ్యక్షులు, వెంకన్న, శివకుమార్, నర్సింహారెడ్డి, లక్ష్మగోండ, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, పండరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బి.రాజు, యూత్ నాయకులు,గోపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

సమాన పెన్షన్ కోసం ఓడిఎఫ్‌లో నిరాహార దీక్ష

కంది, జనవరి 11, ప్రభాతవార్త: ఓఎఫ్‌సిఈయు ఆధ్వర్యంలో గురువారం ఓడిఎఫ్‌లో 150 మంది ఉదయం నుంచి సాయంత్రం వరకు సమాన పెన్షన్ సాధన కొరకు నిరాహారదీక్షలు నిర్వహించారు. దీక్షాశిబిరానికి ఆయా సంఘాల నాయకులు అజయ్, దయాకర్‌రెడ్డి, గణేస్, బాల నర్సయ్య, జి పాండులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియర్ అధ్యక్షులు ఎన్ మల్లేశం, ప్రధాన కార్యదర్శి డి నర్సింలులు మాట్లాడుతూ సమాన పెన్షన్ సాధించడమే తమ పోరాట లక్ష్యమన్నారు. ఎఐడిఈఎఫ్ జాతీయ నాయకులు సి చంద్రయ్య మాట్లాడుతూ ఎన్‌పిఎస్ పెన్షన్ చటనం 1972 మూల సూత్రాలకు విరుద్ధమని, ఐక్య పోరాటాలతో ఓపిఎస్ సాధించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు వేతన రివిజన్ కోసం 2024లో కూడా పే కమీషన నియమించలేదని, డిఏలు ఫ్రీజ్ చేయడం ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల విధానానికి మచ్చుతునకగా విచారం వ్యక్తం చేశారరు. ఓఎఫ్‌సిఈయు అధ్యక్షులు ఆర్ ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి,కాంగ్రెస్ పార్టీలు కలిసి పిపిఆర్‌డే జిల్లా 2013లో ఆయోధించాయని, స్టాక్ ఎక్జేంజ్‌లో నష్టమోస్తే పెన్షన్ రాదు అని, రెండు తెలుగు రాష్ట్రాల్తో గల ఏకైక కర్మాగారం ఎస్ఎఆర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు యం లక్ష్మయ్య, ఆనంద్, కెవి రావు, ప్రభాకర్‌రెడ్డి, రవి, గణేశ్, యండి సలీం, యాదగిరి, బండి శ్రీనివాస్, యం మల్లేశం, టి రమేష్, భాషా, ఎ వెంకటస్వామి, నాగార్జునరెడ్డి, అనిల్, లక్ష్మారెడ్డి, రామేష్ బాబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

22 వరకు ఓటు నమోదుకు అవకాశం : ఆర్డీవో

జహీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ఈ నెల 22వ తారీఖు వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేందుకు నమోదు చేసుకోవాలని ఆర్‌డిఓ వెంకారెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెంకారెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని, ఓటరు కార్డులో చేర్పులు, మార్పులు సైతం 22వ తేదీ వరకు మార్చుకునే అవకాశం ఉందన్నారు. కొత్త ఓటు నమోదుకు ఫారం 6, మార్పులు, చేర్పులకు, బదిలీలకు ఫారం 8ని ఉపయోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్ ఓటర్ కొరకు బిఎల్ఓ యాప్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాను ఫిబ్రవరి 28న ప్రకటిస్తామని ఆర్‌డిఓ వెంకారెడ్డి వివరించారు.

ప్రజా సేవకే బిజెపి నుంచి ఎంపిగా పోటీ : పైడి ఎల్లారెడ్డి

మాట్లాడుతున్న బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి

జహీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ప్రజా సేవ చేసేందుకే రాజకీయంలోకి వచ్చానని, పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానం నుంచి ఎంపిగా పోటీ చేసేందుకు యత్నిస్తున్నట్లు ప్రముఖ శాస్త్రవేత్త, వ్యాపారవేత్త, బిజెపి నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, వ్యాపారవేత్తగా రెండు దశాబ్దాల పాటు జపాన్ దేశంలో సేవలించానని, మాతృదేశానికి సేవలందించేందుకు భారత దేశానికి తిరిగి వచ్చి బిజెపిలో చేరినట్లు గుర్తు చేశారు. జహీరాబాద్ పార్టమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎంపిగా పోటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నానన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని పైడి ఎల్లారెడ్డి ట్రస్టు దత్తత తీసుకుని గ్రామాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి శాసన సభ నియోజకవర్గలో 30 వాటర్ ప్లాంట్‌లను ఆయా గ్రామాల్లో స్వంత ఖర్చులతో బోర్లను త్రవ్విస్తామన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని మన్నాపూర్, పట్టణంలోని సాయిరాం నగర్ కాలనీ, భవానిపురం గ్రామాల్లో బోరు వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

నేడు ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ల పంపిణీ

జహీరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త: ఈనెల 12వ తేదీన సలారే మిల్లత ఆల్ ఇన్ వన్ మోడర్ పేపర్ల పంపిణీర్వహిస్తున్నట్లు ఎఐఎంఐఎం జహీరాబాద్ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఐఎంఐఎం జాతీయ అధ్యక్షులు హైద్రాబాద్ పార్లమెంట్‌సభ్యులు బారిస్టర్ అద్ ఉద్దీన్ ఓవైసి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి కార్వాన్ శాసనసభ్యులు, సంగారెడ్డిజిల్లా ఇంచార్జి కౌసర్ మోహియోద్దీన్ అధ్యక్షతన కార్యక్రమం ఉంటుందన్నారు.

సుధార్ సింగ్ చవాన్‌కు డాక్టరేట్

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 11, ప్రభాతవార్త: ప్రొఫెసర్ జయశంకర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ డైరక్టర్‌గా సేవలు అందిస్తున్న చవాన్ సుధార్ సింగ్‌కు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ వరించింది. మధ్యప్రదేశ్ సిహోర్‌లోని శ్రీసత్యసాయి యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఆండ్ మెడికల్ సైన్సెస్ గురూరం సుధార్‌సింగ్‌చావాన్‌కు డాక్టరేట్ ప్రకటించింది. ఫిబ్రవరిలో జరగనున్న స్నాతకోత్సవంలో ఆయన అవార్డును అందుకోనున్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

కొండాపూర్‌లో అయోధ్య రాముని అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం

కొండాపూర్‌లో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ

నర్సాపూర్, జనవరి 11, ప్రభాతవార్త: మండల పరిదిలోని కొండాపూర్ గ్రామంలో అయోధ్య రామమందిరం నుండి వచ్చిన అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు గురువారం బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేశ్ అధ్వర్యంలో నాయకులతో కలిసి అయోధ్య రాముని అక్షింతలను గ్రామంలో ఊరేగించారు. అనంతరం అక్షింతలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రదాన కార్యదర్శి శివ, భూత్ అధ్యక్షులు శ్యాంకుమార్, సర్పంచ్ శివకుమార్,భాస్కర్, కిషన్,, బిజెపి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ ప్రతినిధులు

నర్సాపూర్, జనవరి 11, ప్రభాతవార్త: విద్యార్థినులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని పోలీసు ప్రతినిధులు పి. శ్రీనివాస్. ఎస్.స్వప్న పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల 2లో పోలీస్ సహకారంతో ఎవర్నెస్ ఆన్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ సౌజన్యంతో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గుడ్ టచ్ అంటె ఏమిటి బ్యాడ్ టచ్ అంటే ఏమిటి, ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూడదు, ఏదైనా టచ్ లో తేడా ఉంటె ఎవరికి తెలియజేయాలి వంటి విషయాల పై విధ్యార్థి, వధ్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల 2 ప్రదానోపాధ్యాయులు లాలూ, ఉపాధ్యా యులు వాణిశ్రీ, కెవిఆర్ నాయుడు, మోహన్‌రావు, ఆశ్రాషాహిన్, సునీత, బుషర. ఇంతియాజ్‌తో పాటు మెదక్ నుండి వచ్చిన పోలీస్ ప్రతినిధులు శ్రీనివాస్, స్వప్నలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలూ అధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విధ్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు కలిసి సంక్రాంతి ముగ్గులనువేసి ఆనందంతో ఆహ్వానించడం జరిగింది.

మృతుడి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం

నర్సాపూర్, జనవరి 11, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన రామె నర్సింలు మూడురోజుల క్రితం మృతి చెందాడు. గురువారం ఈ విషయం తెలుసుకున్న 7వ వార్డు కౌన్సిలర్ గొల్ల రుక్మమ్మ, కుమారుడు చిన్న శ్రీనివాస్‌యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి రూ. 10 వేల రూపాయిల ఆర్థిక సహాయం 7 వ వార్డు కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ కుమారుడు చిన్నశ్రీనివాస్‌యాదవ్ కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ చేతుల మీదుగా అందించడం జరిగింది. కౌన్సిలర్ గొల్ల రుక్కమ్మ, చిన్న శ్రీనివాస్ యాదవ్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.

భక్తులతో కిటకిటలాడిన కేతకి ఆలయం

ఝరాసంగం, జనవరి 11, ప్రభాతవార్త: అమావాస్యను పురస్కరించుకుని గురువారంఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి దక్షిణ కాశీగా భక్తులతో నిత్యపూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆమృత గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్ గ్రామానికి చెందిన గంకట్ విశాల్‌రెడ్డి ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర

సంగారెడ్డి టౌన్, జనవరి 11, ప్రభాతవార్త: దేశాభివృద్ధిలో యువతదే కీలకపాత్ర అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వెంకటేశం అన్నారు. గురువారం పట్టణంలోని తారా కళాశాల (ఎ)లో ఎన్ఎస్ఎస్ యూనిట్లు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్‌లు సంయుక్తగా నిర్వహించిన లియో క్లబ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నంచే విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. గత ఏడాది సంగారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాటి ఉన్నత విద్యా శాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్ సహకారంతో లియో క్లబ్‌లను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. స్వామి వివేకానందును స్ఫూర్తిగాతీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ అల్లంరెడ్డి మాట్లాడుతూ తారా కళాశాలలో ఫ్లడ్ లైట్ల ఏర్పాటు, గ్రీన్ పార్క్ ఏర్పాటులో లయన్స్ క్లబ్ సభ్యులైన లయణ్ రామప్ప, లయన్ విజేందర్‌రెడ్డిలు ప్రధాన పాత్ర పోషించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 15వందలు, ద్వితీయబహుమతిగా రూ. వేయి, తృతీయబహుమతిగా రూ. 500 అందించి ప్రోత్సాహించారు. విజేందర్‌రెడ్డి సహకారంతో ఎన్ఎస్ఎస్‌కై వంట పాత్రల కొనుగోలుకు 50వేల రూపాయలను అందించారు. కార్యక్రమంలో పిన్సిపాల్ డాక్టర్ కెఎస్‌స్ రత్న ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ యం ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఎల్ మల్లేషం, లయన్ ఎణ్ రామప్ప, లయన్ రాములు గౌడ్, లయణ్ విజేందర్‌రెడ్డి, లయణ్ అనంతరావు కుల్‌కర్ణి, లయన్ వెంకన్న, లయన్ హనుమంతగౌడ్, ఐక్యూఏఇస కన్వీనర్ విశ్వేశ్వర శర్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వెంకటేశం, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ అభిజిత్, డాక్టర్ పద్మజ, శివదీప్తి తదితరులు పాల్గొన్నారు.

హరిదాసు వేషాధారణలో చిన్నారులు, ముగ్గులు వేసిన విద్యార్థినీలు

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ఆకట్టుకున్న చిన్నారుల హరిదాసు వేషధారణ, విద్యార్థినీల ముగ్గులు

రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 11, ప్రభాతవార్త : రామాయంపేట మున్సిపాలిటీలోని మంజీరా విద్యాలయంలో విద్యార్థిని, విద్యార్థులు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో భోగిమంటలు వేశారు. అంతేకాకుండా చిన్నారులకు భోగిపండ్లు పోశారు. పాలు పొంగించ డం జరిగింది. చిన్నారులు హరిదాసు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు.గాలిపటాలను ఎగుర వేశారు. ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయురాలు వాసవి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాధాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి, మౌనిక, మీన, సాగరిక, కృష్ణప్రియ, శ్రీశైలంలు పాల్గొన్నారు.

బుదేరా కాలనీలో ముందస్తు సంక్రాంతి ముగ్గులు

మునిపల్లి, జనవరి 11, ప్రభాతవార్త: మండలంలోని బుదేరా కాలనీలో పాఠశాలలో గురువారం సంక్రాంతిపండగను పురస్కరించుకుని విద్యార్థులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగు ముగ్గులు వేయడంతో పాఠశాల ఆవరణ ఆనందమయంగా మారింది. అందమైన ముగ్గులు వేసి ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించి ప్రోత్సాహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె వెంకట నాయుడు, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

విలేకరులపై దాడిని ఖండించిన టియుడబ్ల్యూజె

సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 11, ప్రభాతవార్త: హత్నూర పత్రికా విలేకరులపై తుర్కలఖానాపూర్ సర్పంచ్ చంద్రాగౌడ్ దాడిచేయడం హేయమైన చర్యగా టియూడబ్ల్యూజె ఐజెయూ రాష్ట్ర కార్యదర్శి ఎంఎకె ఫైజల్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణుప్రసాద్, నాయకులు మహ్మద్‌అన్వర్ తీవ్రంగా ఖండించింది. వార్తల సేకరణకు వెళ్లిన విలేకరులను అడ్డుకోవడం తగదన్నారు. విలేకరుల వద్ద నుంచి సెల్‌ఫోన్లు లాక్కోవడం, చంపేస్తామని బెదిరించడం నేరమని గుర్తు చేశారు. సమాజ సేవ చేస్తున్న విలేఖరులపై సర్పంచ్ దాడులు చేయడం తగదని వారు హెచ్చరించారు. పత్రిక విలేఖరులపై దాడి చేసిన సర్పంచ్ చంద్రగౌడ్‌ను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాదిత జర్నలిస్టులకు టియూడబ్ల్యూజె ఐజెయూ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

వికసిత భారత్ సంకల్ప యాత్ర

రామాయంపేట, జనవరి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రగతి ధర్మారం గ్రామంలో వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం చేపట్టిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతులకు కేంద్ర ప్రభుత్వ ద్వారా అమలవుతున్నటు వంటి పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నియమిత మోతాదులో ఎరువుల వాడకం, నేల సంరక్షణ పద్ధతులు, జీవన ఎరువుల వాడకం, నానో యూరియా, నానో డిఏపి వాడకం మరియు లాభాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్దతులైనటువంటి డ్రోన్ ద్వారా ఎరువులు మరియు పురుగు మందుల పిచికారి విధానాన్ని క్షేత్ర ప్రదర్శన ద్వారా చూపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థాయి లోని ఆయా శాఖల అధికారులు సంబంధిత శాఖల ద్వారా లబ్దిదారులకు అందుతున్నటువ